"ఈ కంపెనీలో తయారయే మందులన్నీ మంచివే. ఏదో రూల్సు కోసం మెమ్మర్ల్ని పెట్టుకొన్నాం. రేపట్లో ఈ మూడు రిపోర్టులు యిస్తారు కదూ?" అంగ్లంలో అని వెళ్ళిపోయాడు మేనేజర్.

పక్క రూమ్‌లో "టాబ్‌లెట్ మెషిన్" టకటకలాడుతోంది. ఎనలిటికల్ లాబ్‌లో ప్రభాకర్ గుండె దడదడలాడుతోంది. టించర్ సెక్షన్‌లో చాల గోల వినబడుతోంది. ప్రాక్టికల్ జీవితంలో ప్రాక్టికల్స్ చేస్తున్నందుకు కాబోలు ప్రభాకర్ గుండె అతివేగంగా కొట్టుకుంటుంది. యూనివర్శిటీ ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌లో ప్రాక్టికల్స్ చేసినపుడు అతనిగుండె హాయిగా కొట్టుకుంది. పాపం! టెస్ట్ చేయవలసిన "సాంపిల్స్" వంక చూశాడు. "వీక్ అయొడిన్ సొల్యూషన్ ఐ. పి" (అయొడిన్ టించర్), కాంపౌండ్ ఎసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ టేబ్‌లెట్స్ – ఐ. పి (ఎ. పి. సి. టాబ్‌లెట్లు), కాంపౌండ్ సోడియమ్ బైకార్బొనేట్ టాబ్‌లెట్స్ – ఐ. సి. (సోడా బైకార్బ్ టాబ్‌లెట్లు). ప్రభాకర్ చేతిలో "ఫార్మకోపియా" పేజీలు తిరుగుతున్నాయి.

బుర్రలో ఆలోచనలు రేగుతున్నాయి.

* * *

ఊహలకు వాస్తవానికి ఎంత తేడా? తను యింజినీరు కావాలనుకున్నాడు. కాని ఎనలిస్ట్‌గా జీవితం ప్రారంభిస్తున్నాడు. పేపర్లో పెద్ద ప్రకటనచూసి అప్లై చేశాడు. వచ్చి చూస్తే కంపెనీ చిన్నది. తనతో కలుపుకుని కెమిస్టులు ముగ్గురే. మిగతా పనివాళ్ళు సుమారు అరవై మంది కంటె ఎక్కువ వుండరు. ఇన్ని వందల మైళ్ళు వచ్చినా జీతం మాత్రం నాల్గొందలే! ఆ మాటే మావయ్యన్నాడు. వందల సంగతి కాదు. మైళ్ళ సంగతి. అది తన మీద ప్రేమకాదు కూతురు లక్ష్మిమీద. లక్ష్మంటే తనకెప్పుడూ ఇష్టమే. ఒకప్పుడు మావయ్యకు ఇంజినీర్లు, డాక్టర్లు యిష్టం. కాని ఇప్పుడు తనంటే యిష్టం - సారీ తన ఉద్యోగమంటే. రోజులు మారుతున్నకొద్దీ మావయ్యకు డిగ్రీలపై మోజుతగ్గి ఉద్యోగాలంటే మోజు పెంచుకున్నాడు. నిజం చెప్పాలంటే యిపుడు మావయ్యకు ఉద్యోగ

# ఓ సమస్య

పిప్పళ్ల సూర్యప్రకాశరావు



మున్న ప్రతికుర్రవాడు నచ్చవచ్చు (పెళ్ళి కాకుండా వుండాలి సుమండీ!)

తణుకొచ్చి రైలెక్కాలి కాబట్టి మావయ్య యింటికి వెళ్ళా. (లక్ష్మిని కూడా చూద్దామని లెండి) రైలు టైమవుతుంటే

"అమాయ్ బావకు టిఫినివ్వు" అని కేకేసి వెళ్లినవెంటనే ఉత్తరం రాయవోయ్ ఈ లోపులో మీ అమ్మతో, నాన్నతో మాట్లాడి ముహూర్తం పెట్టించేస్తాను. ఇంకెందుకు ఆలస్యం?" అని వెళ్ళి



పోయాడు పంచాయతీ ఆఫీసుకి. ఛైర్మన్ మావయ్యా ఏం మాట్లాడినా తిన్నగా మాట్లాడుతాడు.

పకోడీలు ప్లేట్లో పెట్టుకొచ్చి ఒకొక్కటే తనే తింటూ "నేనొకటి చెప్పనా? ఏమనుకోవుకదూ?" అడిగింది లక్ష్మి. తన గుండె అప్పుడుకూడా కొట్టుకుంది చాల వేగంగా. కొంపతీసి తన కిష్టంలేదని చెప్తుందా? లేకపోతే "సారీబావా ఈసారి మరొకరికి మనసిచ్చా, వచ్చే జన్మలో కలుద్దాం. టాటా!" అంటుందా?

"ఏమిటా నిలువు గుడ్లు! చెప్పనా?"

"చెప్పు" అన్నాడేగాని వణుకు.

"నీ వెళ్ళేవూళ్ళో తెలుగు సినిమాలొస్తాయా? "భార్యా బిడ్డలు" పాటల పుస్తకం యిక్కడ కొచ్చినపుడు కొనడం మర్చిపోయా వచ్చేటపుడు పట్టుకొస్తావు కదూ?"

"హమ్మయ్య" అని ఊపిరి పీల్చుకున్నాడు తను.

"సార్! ఛాయ్" బోయ్ టేబిల్ మీద పెడుతుండగా ప్రభాకర్ మనసు తణుకు నుంచి లాబ్‌లోకి వచ్చింది.

*　　*　　*

టీ తాగి, ఓవరాల్ వేసుకొని, టించర్ అయొడిన్ టెస్ట్ చేయడం కోసం ఉపక్రమించాడు. రిజల్ట్స్ నోట్ చేసుకొని ఫార్మకోపియా తీసిచూస్తే "ఆల్కహాల్" లిమిట్ లోనే వుందిగాని, అయొడిన్. పొటాషియమ్ అయొడైన్ చాలా తక్కువొచ్చింది. ఎస్సే మళ్ళీ చేశాడు. అలానే వచ్చినయి ఫలితాలు, ఆపరేటస్ కడిగి సర్ది, బద్ధకంగా ఆవలించాడు. టైముచూస్తే ఆరయింది. అందరూ వెళ్ళిపోతున్నారు. హోటల్‌కివెళ్ళి భోంచేసిన ప్రభాకరానికి రూమ్‌లో ఎపుడు నిద్రపోయేడో తనకే తెలియదు.

*　　*　　*

మర్నాడు—

ఎదురుగా ఉన్నవి సోడా బైకార్బ్ టాబ్లెట్లు. తెల్లని టాబ్‌లెట్లలో నల్లని మచ్చలు పట్టుకుంటే కొన్ని రాళ్ళలా గట్టిగా వుంటే, మరికొన్ని ముట్టుకుంటే అపురూపంగా పొడరవుతున్నాయి. ఇరవై టాబ్‌లెట్లు లెక్కపెట్టి సగటు బరువుకట్టాడు.

ఒక్కొక్కటీ తూచాడు. పద్ధేను టాబ్లెట్లు సగటు బరువుతో పూర్తిగా సంబంధం తెంచుకున్నాయి. రెండు టాబ్లెట్స్ కంటే మించి సగటు బరువుతో తేడావుండకూడదు. వున్నా అవి లిమిట్స్‌లోనే వుండాలి.

"ఎస్సే" చేశాడు. సోడియమ్ బైకార్బొనేట్" కూడా తక్కువ వుంది. మళ్ళీ చేశాడు. అంతేనచ్చింది రిజల్ట్, మనస్సు అదోలా అయింది ప్రభాకర్‌కు. తను చేయడంలో తప్పా? ఈ ఫాక్టరీలో తయారయే మందులన్నీ యింతేనా? "రా మెటీరియల్స్" రిపోర్ట్సు చూశాడు ఆత్రంగా. అవన్నీ బాగానే వున్నాయి. అవన్నీ తనకు ముందున్న తను చేసినవి. మళ్ళీ "రామెటీరియల్స్" ఎస్సుచేస్తే? "రీయేజంట్స్" కూడా మళ్ళీ చూడాలి.

"సార్! కారియర్ తెచ్చి ఆ రూమ్‌లో పెట్టాం పీటర్ సాబ్. రాంసింగ్‌సాబ్ అక్కడే వున్నారు. మిమ్మల్ని రమ్మంటున్నారు." హిందీలో బాయ్.

టైము చూసుకుంటే ఒంటిగంటదాటింది అరె! పనిలో వుంటే ఆకలే వేయదు. ఆలోచించుకుంటూ అడుగు పెట్టాడు రూమ్‌లోకి పీటర్. రాంసింగ్ ఏదో తీవ్రంగా వాదించుకుంటున్నారు ఇంగ్లీషులో.


దీర రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం



వరిబీజం (బుడ్డ హెర్నియా. మూత్రవ్యాధులు అచ్చటి నరములబలహీనత చే అంగము చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము ఆపరేషన్ లేకుండా చేయబడును. స్వయముగా రండి.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర
టి. బి. రోడ్. ఫోన్: 551. తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాస్-17.

SUVARNA


"మేము తీసే సినిమాలు ప్రయోగకంగా వుంటాయి. ప్రయోజనం ఉంటు మీ సినిమాలకు అర్థం వుండ "చెమ్మీన్" చూశావా? పీటరు"

పీటరు టింపర్ సెక్షన్‌కు ఇన్‌చా రాంసింగ్ టాబ్లెట్ సెక్షనుకు. పీటరెప్ప నవ్వుతూ నలుగుర్నీ నవ్విస్తూంటా రాంసింగ్ ముక్తసరిగా మాట్లాడుతా తను వచ్చిన రోజున మాట్లాడిన మాట మూడేమూడు.

"బి ఫారమ్ ఏ యూనివర్శిటీ?"

"మీ పేరు?"

"అనుభవం వుందా?"

పీటరు అలాక్కాదు. ఎవరో దక్షిణా వాడు ఎనలిస్టుగా చేరాడనగానే పరిగెత్తి కొచ్చాడు. వాళ్ళవూరు కొచ్చిన్‌దగ్గర ఏదో చిన్న గ్రామమని, కొద్దిగా తెలుగొచ్చని... యింకా ఎన్నో స్వవిషయాలు అడక్కుం డానే చెప్పాడు.

"మీ సినిమాలు మీ కేరళకే, హిందీ సినిమాలు దేశవిదేశాలకు వెళతాయి తెలుసా?" అదోవిధంగా మొహంపెట్టి అన్నాడు రాంసింగ్.

ఉత్తినే ఉడికిపోయే స్వభావం కాదు పీటరుది. ~~~ సింగ్‌జీది.


ఇలా యిద్దరూ ఒకళ్ళ గొప్ప మరొకళ్ళు చెప్పుకుపోతున్నారు. ప్రభాకర్ తనూ చెపుదామనుకున్నాడు. ఏమని? వారానికి రెండు తెలుగు సినిమాలు విడుదలవుతున్నాయని. మలయాళ చిత్రసీమకు పేరుతెచ్చిన "శారద" తెలుగు ఆడపడుచని. కాని వాళ్ల క్వాలిటీ గురించి అడిగితే? ఆ క్వాలిటీ!

"మిషర్ పీటర్ టించర్ అయొడిన్‌లో అయిడిన్, పొటాసియమ్ అయొడైడ్ తక్కువుంది.''

"ఉంటుంది బ్రదర్. తయారుచేసిందెవడు? పీటర్ ది గ్రేట్!" తేగ్గా నవ్వేశాడు పీటరు.

"ప్లీజ్ బి సీరియస్" ప్రభాకర్.

"నా సంగతి సరేగాని—వాడి టాబ్లెట్లు




ఎలా వున్నాయి?" అన్నాడు సింగ్‌జీని చూపిస్తూ పీటరు.

"మచ్చలున్నాయి వాటినిండా."

"అంటేవాడి మొహంలా?"

ప్రభాకర్ రాంసింగ్ వంక చూశాడు అవును సింగ్‌జీ మొహం నిండా మచ్చలే- చిన్నగా కనపడటంలేదు సరిగ్గాచూస్తేతప్ప

"నీ మొహంలా వున్నా యంటున్నాడు నీ టూబ్‌లెట్సు" అన్నాడు సింగ్‌నుద్దేశించి పీటరు.

రాంసింగ్ ప్రభాకర్ వంక చూశాడు అప్పడే 'అంత చనువా' అన్నట్టుగా వున్నాయి సింగ్‌జీ చూపులు.

"ఓస్" అని టాబ్‌లెట్ల సంగతి సీరియస్‌గా తీసుకోకుండా చపాతిని తుంపుతున్నాడు.

"యూనిఫార్మిటీ టెస్టు కూడా పాస్ కావడంలేదు" మళ్ళీ ప్రభాకరే అన్నాడు.

రాంసింగ్ మాత్రం పైన తిరుగుతున్న ఫానువంక చూస్తూ చపాతిని నములుతున్నాడు.

"చూడు బ్రదర్! నీవు తెలుసుకోవాల్సింది చాలావుంది. ఇలా అయితే ఇక్కడ ఉద్యోగంచేయడం కష్టం" పీటరు అన్నాడు.

"కొత్తలేపాపం" వెటకారంగా నవ్వాడు రాంసింగ్.

వాళ్లెందుకలా అన్నారో ప్రభాకర్‌కు అర్థం కాలేదు. ఆ మాటలకర్థం కూడా ప్రభాకర్‌కు అర్థం కాలేదు. ఆలోచించుకుంటూ. చేయికడుక్కొంటున్న ప్రభాకర్‌కు మేనేజర్ దగ్గర్నుంచి కబురొచ్చింది.

* * *

"మిష్టర్ ప్రభాకర్ టెస్ట్ రిపోర్టులు రాశారా" అంగ్లంలో మేనేజరు

"లేవండి."

"అదేం? చాలా అర్జంటు ఆర్డర్సున్నాయని చెప్పాను కదండి—"

"అయొడిన్ టించరు, సోడా మింట్

టాబ్స్ ఎనలైజు చేశాను. కాని...."

"చెప్పండి"

"రెండూ స్టాండర్డు క్వాలిటీ కావండి" మెల్లగా, బెరుగ్గానే అన్నాడు.

"వాట్?" కుర్చీలోంచి ముందుకు వంగాడు మేనేజరు.

"అయొడిన్ చాల తక్కువవుంది. సోడా బైకార్బ్ టాబ్లెట్లు, టెస్టులు పాస్ కావడంలేదు"

"మిస్టర్ ప్రభాకర్ మీకు అనుభవం తక్కువ. ఐ మీన్-నిజజీవితంలో-చిన్న చిన్న తప్పుల్ని పట్టుకొని పూర్తిగా స్టాండర్డు కావనటం ఏం బాగాలేదు. పీటరు, రాంసింగ్ నాకెప్పుడో చెప్పారు- అవి ఎందుకిలా వచ్చినవి. ఆ రెండు ప్రోడక్ట్స్ మళ్ళీ ప్రోసెస్ చేద్దామంటారా? లేక బయట పారవేయమంటారా?" ఆ మాటల్లో వ్యంగ్యం గమనించని వాడు కాడు ప్రభాకర్.

"అవి మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులూ, మీరూ ఆలోచించుకోవాల్సిన విషయం" కొంచెం ధీమాగానే అన్నాడు ప్రభాకర్,

"ఆలోచించటానికి టైము లేదండి. ఈ ఆర్డర్స్ చూశారా? టెలిగ్రాములుకూడా వచ్చినయి" అంటూ ఏవో కాగితాలు కొన్ని ప్రభాకర్ ముందుకు విసిరాడు, కొంచెం విసుగ్గానే.

అనవసరంగా తనమీద చిర్రుబుర్రులాడ్డాడేమిటి? తనేం చేయగలడు?

ప్రభాకర్‌కూ విసుగ్గానే ఉంది. కనీసం కూర్చోమని కూడా అనడేం?

ఏదో బరబరా రాసుకుంటూ, మధ్యలో తనమీద కోపం కాబోలు చెత్తబుట్టలోకి విసురుతున్నాడు కొన్నిపేర్లు. అసలు తనే మనుకుంటున్నాడో డైరెక్టుగా చెప్పొచ్చుగా. "అడగడం కూడా టెస్టు రిపోర్టులు రాశారా?" అని. అంటే చేయడం కంటె రాయడం ముఖ్యం కాబోలీయనకు. అవి ఎలావున్నా తనుమాత్రం అన్నీ బాగానేవున్నాయని రిపోర్టులు రాసివ్వాలా?

"పీటర్‌ని, సింగ్‌జీని పిలిస్తే బావుంటుంది" మాటలు కష్టంగా వచ్చినయి ప్రభాకర్ నోట్లోంచి-"టించర్ అయొడిన్ సరిచేయనచ్చు. టాబ్లెట్స్ కూడా...."

"చూడండి యిటువంటి సమయాల్లో మేము మీదగ్గర్నుంచి ఆశించేది సలహాలు కాదు. సహాయం" మేనేజరు మధ్యలో అన్నాడు,

"మళ్ళీ బ్యాచ్ తయారయి, మీరు ఎనలైజు చేసేవరకు ఆర్డర్సు వుంటాయంటారా? పెద్ద కంపెనీలకు ఆర్డర్లిచ్చి మందులు సప్లై చేయమని వాటిచుట్టూ తిరుగుతారు. మనలాంటి చిన్న కంపెనీలు వాళ్ళచుట్టూ తిరిగితేగాని ఆర్డర్లివ్వరు. ముఖ్యంగా గవర్నమెంటుహాస్పిటల్‌వాళ్లు. నేనెన్ని కష్టాలుపడి ఆర్డర్లు సంపాదించానో మీకెలా తెలుస్తుంది?"

ఇంతా అయింతర్వాత సకాలంలో వాళ్ళకు మందులివ్వకపోతే మళ్ళీ జన్మలో "ఇండెంట్" చేయరు.

"సకాలంలో అని మనం "సబ్‌స్టాండర్డు" మందులిస్తే మన కంపెనీ పరువు పోదాండి?" అమాయకంగా అడిగాడు ప్రభాకర్.

"చూడునాయనా, అది నేను చూసుకో


అపస్మారము

(మూర్ఛా FITS)

అపస్మార చికిత్సకు తజ్ఞలైన ఆయుర్వేద వైద్యం ఉచిత సలహా.

వివరములకు 35 పైసల స్టాంపులు పంపవలయును. ఇంగ్లీషులో వ్రాత వ్యవహారం.

SAGAR PHARMACEUTICALS
CONSULTATION DIVISION
N.R.colonyBANGALORE-560019

వాల్సిన విషయం" కంఠంలో విసుగుంది అయినా గవర్నమెంటు వాళ్ళకు ఏమి సప్లై చేసినా చెల్లిపోతుంది. ఇవ్వవలసిన వాళ్ళకు మామూళ్ళిస్తే"

"డ్రగ్స్ కంట్రోలువాళ్ళు ఎప్పుడైనా వాటిని ఎనాలిసిస్సుకి పంపిస్తే?" అనవసరంగా అడుగుతున్నాడేమోనని అనుకుంటూనే అడిగాడు ప్రభాకర్.

"ఆంధ్రులింత అమాయకులా?" అన్నట్టుగా మొహంపెట్టి చెప్పడం ప్రారంభించాడు మేనేజరు.

"యుసీ....వాళ్ళు టెస్టుకి పంపేవరకు వుంటాయా ఈ టించర్ అయొడిన్, సోడా బైకార్బ టాబ్లెట్లు ... మనం సప్లయి చేసేది గవర్నమెంటు సంస్థలకు ఇవ్వాళ సప్లయిచేసి రేపెళ్ళి ఒక సారి చూడండి. స్టాక్ నిల్ అని వుంటుంది. ఒకవేళ కర్మం చాలక మన మందు లెక్కడయినా పరీక్షకు వెళ్ళిన వంటే కబురొచ్చేయదండి... బాచ్ పాడైందనో, ఏదో వంకపెట్టి మనమే వాటిని తీసుకొచ్చి కొత్తస్టాక్ అక్కడ పెట్టేస్తాం....ఏదైనా ఎప్పుడైనా కేసుగీసు అవుతుందంటారా? రాజకీయంగాపలుకుబడిలేకుండా ఇన్నాళ్లుగా ఈ "బిజినెస్ చేస్తున్నా నంటారా?...."

ప్రభాకర్ బుర్ర తీవ్రంగా పనిచేస్తూంది అయినాయింతవ్యాపారదృష్టి మందుల్లోనా? మందులు ప్రజల పోయే ప్రాణాలను నిలబెట్టనూగలవు. అటో ఇటో అయితే తీయనూగలవు. మందులు తయారుచేసే సంస్థల గురించి ఎన్నో విన్నాడు తను.

ఒక బాచ్ ఎంతో బాగా తయారుచేసి, గొప్పగా గవర్నమెంటు ఎనలిస్టుకి పంపించి, టెస్టు చేయించి, అదే బాచ్ నంబరు పేరిట పది, పదిహేను బాచ్‌లు తయారుచేస్తారు.

ఆబాచ్‌ను ముద్దుగా "మదర్టించర్"అని కూడా పిల్చుకుంటారట. ఎప్పుడైనా ఎవరైనా పరీక్షించితే, "ఫలానాబాచ్ గవర్నమెంటు ఎనలిస్టేపరీక్షించాడు. ఏమయిందో ఏమిటో? సోరేజ్ బాగుండకపోవచ్చు .... లేక ట్రాన్స్‌పోర్టు వల్ల దెబ్బతినివుండవచ్చు..." అలా ఎన్నో సవాలక్ష కారణాలు చెపుతారు.

దేశంలో ప్రతి కంపెనీది ప్రతి బాచ్ టెస్టు చేయడానికి ప్రభుత్వానికి ఎంతని వీలుంటుంది?

"ఆలోచించడం అనవసరం. అన్నిటికీ నేనున్నాను. మీరు ఓ. కే. చేసి టెస్టు రిపోర్టు లివ్వండి. తర్వాత రీప్రోసెస్ చేద్దాం .... "ఎప్రూవుడు" లాబరేటరీకి టెస్ట్‌కు పంపిస్తే లేటవుతుంది. వాళ్ళ దగ్గర్నుంచి రిపోర్టు వచ్చేవరకు కాచుక్కూచోవాలి. ఈ మాత్రం సహకారం లేకపోతే కష్టమండి. టెస్టింగ్‌ను అంత సీరియస్‌గా తీసుకోకండి. రిపీట్ చేయడం అవసరం.........ఒక విధంగా కెమికల్స్ వేస్ట్..."

"అసలు మీ కంపెనీకి ఎనలిస్టే వేస్టు" ప్రభాకర్ మధ్యలోనే అన్నాడు.

"అలా అనాల్సింది నేను" మేనేజరు ఉక్రోషంగా.

ఆ మాట విన్న ప్రభాకర్ ఏదో నిర్ణయించుకున్నవాడిలా వెళ్లి కొదిసేపట్లో తిరిగొచ్చి మేనేజరు కిచ్చాడు-టెస్ట్ రిపోర్టులు కాదు రాజీనామా!

అనుకోని ఈ హఠాత్పరిణామానికి మేనేజరు విస్తుపోయాడు. కొస్త తేరుకొని "మీరు తొందరపడుతున్నారనుకుంటున్నాను" అన్నాడు.

కాని వినడానికి ప్రభాకర్ లేడక్కడ.

★

